# 399 శాతం పెరిగిన ల్యాంకో గ్లోబల్ లాభం

బిజినెస్ బ్యూరో, న్యూస్‌లైన్: గడచిన ఆర్థిక సంవత్సరానికి (2007-08) ల్యాంకో గ్లోబల్ సిస్టమ్స్ (ఎల్‌జీఎస్) రూ. 33.91 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. అంతక్రితం ఏడాది సాధించిన రూ. 8.5 కోట్లతో పోలిస్తే కంపెనీ నికరలాభంలో దాదాపు 399 శాతం భారీ వృద్ధి కనిపించింది. ఇదే కాలానికి కంపెనీ టర్నోవర్ రూ. 78.25 కోట్ల నుంచి 335 శాతం పెరిగి రూ. 262.43 కోట్లకు చేరుకుంది. ఈ ఏడాది కాలంలో చూపించిన మెరుగైన పనితీరు, చేపట్టిన కొత్త ప్రాజెక్టుల్లో విజయాలు తదితర సానుకూల అంశాలతో అద్భుతమైన ఫలితాలను సాధించగలిగినట్లు కంపెనీ డైరెక్టర్, సీఈఓ ఆనంద్ స్వరూప్ వెల్లడించారు. తేజస్ కొడాలి (ఛైర్మన్), వెంకట్ కడియాల(కో ఛైర్మన్), రావ్ కరుసాల (వైస్‌ఛైర్మన్)లతో కూడిన కంపెనీ కొత్త బోర్డు ఈ ఏడాది మార్చి 27 నుంచి పూర్తిస్థాయిలో కార్యకలాపాలను చేపట్టిందని వివరించారు.